
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY





అభిమాని ఆనందం



కదిరి సభకు భారీగా హాజరైన జనం

ప్రభంజనం

శంఖారావం సభలకు భారీ జనం

కొత్తచెరువు, కదిరిలో సూపర్ సక్సెస్

కదిరి, మార్చి 8: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శుక్రవారం చేపట్టిన శంఖారావం సభలకు జనమే జనం. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనం, జనసేన కార్యకర్తలు వేలల్లో తరలివచ్చారు. కొత్తచెరువు, కదిరి రెండు చోట్లా భారీ జనం నడుమ సభలు సాగాయి. మహిళలు సైతం పెద్దసంఖ్యలో తరలివచ్చారు. నారా లోకేశ్‌తో చేయి కలిపేందుకు అభిమానులు ఎగబడ్డారు. ఆయన ప్రసంగం ఆద్యంతం ఆకట్టుకుంది. టీడీపీ జిల్లాలో చేసిన అభివృద్ధిని, అధికారంలోకి రాగానే చేపట్టబోయే పనులను వివరించారు. ఎన్నికలకు జగన్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన విషయాన్ని స్పష్టంగా చెప్పారు. సంక్షేమం, అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధం అంటూ సీఎం జగన్‌కు సవాల్ విసిరారు. జగన్ నిరంకుశ పాలనపై విరుచుకుపడ్డారు. ఈ నియంత పాలనను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి రాగానే జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. నారా లోకేశ్ ప్రసంగం సభకు హాజరైన వారిలో నూతనోత్తేజం నింపింది. ఆయన ప్రసంగం సాగుతున్నంత సేపు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. కేరింతలు, ఈలలతో హోరెత్తించారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా సభ ముగిసే వరకు ఉన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థును గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. శంఖారావం సభలు.. నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపాయి.

శివరాత్రి శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు నారా లోకేశ్.. మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. హిందువులకు ఎంతో పవిత్రమైన పండగ మహాశివరాత్రి అన్నారు. నెల రోజులపాటు దీక్షతో పూజలు చేసి పండుగ చేసుకుంటున్న ప్రజలకు శివుడి అనుగ్రహం సిద్ధించాలని ఆకాంక్షించారు.

పుట్టపర్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. శుక్రవారం కొత్తచెరువు నుంచి రోడ్డుమార్గాన ఉదయం 8.30 గంటలకు ప్రశాంతి నిలయం చేరుకున్నారు. అక్కడ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్.. లోకేశ్‌కు స్వాగతం పలికారు. నేరుగా సత్యసాయి మందిరానికి వెళ్లి సమాధిని దర్శించుకున్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు చేపడుతున్న సేవా కార్యక్రమాలను రత్నాకర్ వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా 130 దేశాల్లో సత్యసాయి సేవాసమితి ద్వారా సేవలు కొనసాగిస్తున్నామంటూ ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక సత్యసాయి సేవలు విస్తరించేందుకు తమ వంతు సాయం చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, బీవీ వెంకటరాముడు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



ప్రత్యేక హెలీకాప్టర్‌లో హైదరాబాద్ బయల్దేరిన లోకేశ్



సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్న నారా లోకేశ్



టీడీపీ శ్రేణుల ఉత్సాహం



కొత్తచెరువు సభలో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు

దుష్టపాలనను అంతమొందిద్దాం



కరువు జిల్లా ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చిన మహనీయుడు చంద్రబాబునాయుడు. హంద్రీ నీవా కాలువ పనులను పరుగులు పెట్టించి, నీరిచ్చారు. కియ పరిశ్రమ తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటినుంచి నాపై 16 కేసులు నమోదయ్యాయి. కార్యకర్తలపై కూడా కేసులు పెట్టించారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తే కేసులు నమోదు చేశారు. కేసులకు భయడేవారం కాదు. అరాచక పాలనలో మహిళలు సైతం లాఠీ దెబ్బలు తిన్నారు. నాలుగున్నరేళ్లకుపైగా దుష్టులతో పోరాడుతున్నాం. దుష్టపాలనను అంతమొందించడానికి అందరూ శంఖారావం పూరించాలి.

- కందికుంట వెంటప్రసాద్, టీడీపీ కదిరి ఇన్‌చార్జి

నరకాసురుడు జగన్: పల్లె రఘునాథరెడ్డి, మాజీ మంత్రి



ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఐదేళ్ల పాలనలో ప్రజలకు నరకం చూపించి, నరకాసురుడిగా మారాడు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఆనందంగా లేరు. ఎదిరించిన వారిపై బీసీ, ఎస్సీ, ఎస్టీలపై అక్రమ కేసులు పెడుతూ వారిని అణగదొక్కుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. నాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు మోపారు. కేసులకు భయపడం. ఎన్టీఆర్ రూపొందించిన పచ్చ జెండాను చూస్తేనే నూతనోత్సాహం ప్రతి ఒక్కరిలో ఉప్పొంగుతుంది. పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి నా శిష్యుడు అని చెప్పుకోవడానికే సిగ్గుగా ఉంది. ఆయన పుట్టపర్తిలో అశాంతి వాతావరణం నెలకొల్పాడు. బంధువర్గంతో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డాడు. బ్యాంకులకు 1670 కోట్ల రూపాయలు టోకరా వేసిన వ్యక్తి, ప్రజలకు టోకరా వేయడా? ప్రజలు ఇప్పటికైనా ఎవరు మంచి, ఎవరు చెడ్డ అని గ్రహించి వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలి.



కదిరి సభలో నారాలోకేష్‌తో కరచాలనానికి పోటీపడుతున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

సమరోత్సాహం

శంఖారావంతో టీడీపీ, జనసేన శ్రేణుల్లో జోష్

సభల సక్సెస్‌తో వైసీపీ డీలా

హిందూపురం, మార్చి 8: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శంఖారావం యాత్రతో ఆ పార్టీ జిల్లా శ్రేణులకు కొత్త జవసత్వాలు వచ్చాయి. ఇక సమరోత్సాహంతో ముందుకు సాగాలని భావిస్తున్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతోపాటు చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్‌ను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కంకణం కట్టుకున్నారు. తెలుగుదేశం, జనసేన కూటమిలోకి వస్తున్న వలసలు మరింత బలాన్ని చేకూర్చుతున్నాయి. వైసీపీలోని కీలక నేతలు పార్టీని వదులుతుండటంతో ఆ వర్గాల్లో వణుకు పుడుతోంది. టీడీపీలో ఉత్సాహం పెరుగుతోంది. జిల్లాలో ఐదు చోట్ల నిర్వహించిన శంఖారావం సభలు సూపర్ హిట్ కావడంతో ఆయా నియోజకవర్గాల్లోని వైసీపీ శ్రేణుల్లో దడపుట్టింది.

రా.. కదిలిరాతో వైసీపీలో వణుకు

ఇటీవల పెనుకొండ వద్ద నిర్వహించిన రా.. కదిలిరా.. కార్యక్రమం సూపర్ సక్సెస్ కావడంతో ఉమ్మడి జిల్లా వైసీపీ నేతలు ఆలోచనలో పడ్డారు. ఎన్నడూలేని విధంగా కేవలం రెండు రోజుల సమయంలోనే ఆ కార్యక్రమానికి లక్ష మంది తరలిరావడంతో రాష్ట్ర వ్యాప్తంగా రా.. కదిలిరా.. ముగింపు సభ చర్చకు దారితీసింది. ఉమ్మడి జిల్లాలో 12 మంది వైసీపీ ఎమ్మెల్యేలు ఉండగా.. పెనుకొండకు తరలిన జనాన్ని చూసి నివ్వెరపోయారు. అధికార పార్టీ సభలు నిర్వహిస్తే మందు, డబ్బు ఇస్తే తప్ప.. రాని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ పథకాలు రద్దు చేస్తామంటే వెళ్తున్నారు. పెనుకొండ సభకు స్వచ్ఛందంగా తరలివచ్చారు. హిందూపురం నుంచి ఎన్నడూ లేనివిధంగా సుమారు 700 వాహనాల్లో తరలి వెళ్లడంతో వైసీపీ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. తమ సభలకు వందల్లో వస్తున్నారనీ, టీడీపీకి ఇంత పెద్దఎత్తున స్వచ్ఛందంగా తరలిరావడంపై ముఖ్యనేతలు మదనపడుతున్నారు.

వైసీపీ ఉక్కిరి బిక్కిరి

జిల్లాలో హిందూపురం, మడకశిర, పెనుకొండ, పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల్లో జరిగిన సభలు సక్సెస్ కావడం, రా.. కదిలిరా.. సభకు జనం పోటెత్తడంతో వైసీపీ నేతలు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ నోటిఫికేషన్‌కు ముందే దూసుకుపోతోంది. వైసీపీలో నేటికీ అభ్యర్థులు ఎవరన్నది స్పష్టత లేదు. ఇన్‌చార్జిలను మరోసారి మార్చవచ్చని కిందిస్థాయి క్యాడర్ అనుమానాలు వ్యక్తం చేస్తున్న పరిస్థితుల్లో ఆ పార్టీలో డీలాగానే ఉన్నారు. ఇలాంటి కీలక సమయంలో ఇలా ఉంటే పరిస్థితి ఏంటని కొంతమంది ముఖ్యనేతలే వాపోతున్నారు. ఇప్పటికే ఓటర్లు ఒక ఆలోచనకు వచ్చేశారు. ఏ నలుగురు కలిసినా ఈసారి టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని చర్చించుకోవడం కనిపిస్తోంది.

సూపర్-6 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కంకణం

ఇప్పటికే చంద్రబాబు సూపర్‌సిక్స్ హామీలను సభల్లో వివరిస్తున్నారు. ఈ సూపర్ సిక్స్ తెలుగుదేశం-జనసేన గెలుపునకు ఎంతో దోహదపడుతుంది. ఎక్కడ మహిళలు కలిసినా చంద్రబాబు సూపర్ సిక్స్‌పైనే మాట్లాడుతున్నారు. అమ్మ ఒడి పథకాన్ని మరింత విస్తరించడంతోపాటు ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, అన్నింటికీ మించి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఎంతో అనుకూలమైంది. రైతులను ఆదుకునేందుకు వీలుగా ఏటా రూ.20వేలు ఆర్థిక సాయం, 59ఏళ్లలోపున్న మహిళలకు నెలకు రూ.1500 చొప్పున అందించనున్నట్లు ప్రకటించడం పట్ల మహిళలు సుముఖంగా ఉన్నారు.



టీడీపీ-జనసేనకు బూస్ట్

జిల్లాలో నిర్వహించిన రా.. కదిలిరా కార్యక్రమంతోపాటు శంఖారావం సభలు సూపర్ సక్సెస్ కావడంతోపాటు టీడీపీ, జనసైనికులు క్షేత్రస్థాయిలో కలిసిపోవడం మరింత దూకుడు పెంచింది. ఈ రెండు కార్యక్రమాలు జిల్లాలో రెండు పార్టీలకు బూస్ట్‌లా దోహదపడుతున్నాయి. ఇదే ఊపును మరో 40రోజులు కొనసాగించనున్నారు. జనసేన, టీడీపీ నాయకులు ఐదేళ్లలో పడిన కష్టాలు, నష్టాలను గుర్తుచేసుకుంటున్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని ప్రతి కార్యకర్త సంకల్పించారు. దీంతో కసిగా జగన్‌ను ఓడించాలని చూస్తున్నారు. అదే కసితో తెలుగుదేశం, జనసేన కూటమిని అధికారంలోకి తీసుకురావాలన్నది ఆ పార్టీల శ్రేణుల్లో నాటుకుపోయింది.

సభలపై ఇంటెలిజెన్స్ ద్వారా ఆరా

జిల్లాలో రా.. కదిలిరా.., శంఖారవం సభలకు జనం స్వచ్ఛందంగా, భారీఎత్తున తరలిరావడంతో వైసీపీ నాయకులకు బెంగ పట్టుకుంది. ఈ తరుణంలో నిఘావర్గాల ద్వారా సభలకు జనం ఎంతమంది వెళ్లారు, వారు స్వచ్ఛందంగా వెళ్లారా, ఒత్తిడితోనా, డబ్బులు తీసుకుని వెళ్లారా, అంత మంది వెళ్లడానికి కారణం ఏంటని ఆరాతీస్తున్నట్లు తెలిసింది. కొన్నిచోట్ల నిఘావర్గాలు ఉన్నది ఉన్నట్లు ఇవ్వగా.. మరికొన్నిచోట్ల అధికార పార్టీతో ఎందుకులే అని వాస్తవాలు దాచినట్లు సమాచారం. ఏది ఏమైనా ఈ రెండు కార్యక్రమాలతో జిల్లాలో టీడీపీ, జనసేనల్లో సమరోత్సాహం నిండిదనడంలో సందేహం లేదు.



ప్రశాంతి నిలయంలో శివుడికి హారతి ఇస్తున్న దృశ్యం

శివోహం..

భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి

కిటకిటలాడిన శైవాలయాలు

మార్మోగిన శివనామం

లేపాక్షిలో వైభవంగా ఆది దంపతుల కల్యాణం

పుట్టపర్తి, మార్చి 8: మహాశివరాత్రి పర్వదినాన్ని శుక్రవారం జిల్లావ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శైవాలయాలకు భక్తులు పోటెత్తారు. నెలరోజుల పాటు మాఘస్నానం ఆచరించిన భక్తులు ఆఖరి రోజు జ్యోతులు వెలిగించి, భక్తి చాటుకున్నారు. శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ హాల్‌లో రాత్రి 6 గంటలకు అఖండ భజన ప్రారంభమైంది. 12గంటలపాటు నిరంతరాయంగా కొనసాగి, శనివారం ఉదయం 6 గంటలకు ముగిసింది. స్థానిక హనుమాన్ ప్రాంగణం, హరిహర క్షేత్రంలో శివపార్వతుల కల్యాణాన్ని కనులపండువగా నిర్వహించారు. రాత్రంతా శివాలయాల్లో భజనలు, హరికథ, పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులు జాగరణ చేశారు.

లేపాక్షిలో మాంగల్యధారణ ఘట్టం



కమనీయం.. శివపార్వతుల కల్యాణం

లేపాక్షి: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా లేపాక్షి దుర్గావీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయంలోని నాట్యమండపం శివపార్వతుల కల్యాణవేదికగా మారింది. అపురూపమైన ఈ ఘట్టాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. వేలాదిమంది భక్తుల నడుమ వేద పండితులు శివపార్వతుల కల్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి అభిషేకాలు, అర్చనలు, దీపోత్సవం, రుద్రహోమం చేశారు. నాలుగు యామపూజలు వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం బ్రహ్మరథోత్సవం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభిస్తామని ఈఓ నరసింహమూర్తి తెలిపారు.



ధర్మవరంలోని పేటబసవన్న కట్ట వీధిలోని శివాలయంలో స్వామికి అలంకరణ



గోరంట్లలో నగరోత్సవం

అన్నదాతకీ అబద్ధాలే..!

మాటతప్పిన సీఎం జగన్

కనిపించని కిసాన్ డ్రోన్లు

ప్రకటనలకే పరిమితమైన హామీ



ధర్మవరం: పంట సాగులో విత్తనాలు, ఎరువులు చల్లేందుకు క్రిమిసంహారక మందులు పిచికారీ చేయడంలో రైతులకు డబ్బు, సమయం, ఆదా చేసేలా, కూలీల లభ్యత సమస్యకు పరిష్కారం చూపేలా కిసాన్ డ్రోన్లను అందుబాటులోకి తెస్తున్నామంటూ సీఎం జగన్మోహన్‌రెడ్డి హామీ గుప్పించారు. రాష్ట్రవ్యాప్తంగా పదివేల ఆర్బీకేల్లో దశలవారీగా రాయితీపై డ్రోన్లు రైతులకు ఇస్తామని ప్రకటనలు చేశారు. ఐదేళ్లు పూర్తవుతున్నా నేటికీ ఒక్క రైతుకు కూడా అందించిన దాఖలాల్లేవు. దీంతో జగనన్న కిసాన్ డ్రోన్లు ఎక్కడన్నా అంటూ ఎద్దేవా చేస్తున్నారు. ఈ డ్రోన్ల వల్ల 20వేల మంది ఉపాధికి లభిస్తుందని తొలిదశలో 600 డ్రోన్ సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తామని 2022-23 అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో స్వయానా ముఖ్యమంత్రే ప్రకటించారు. ఇప్పటి వరకు ఎక్కడేకానీ ఒక్క కిసాన్ డ్రోన్ కూడా ఎగిరిన దాఖలాలు లేవని ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులే వ్యంగంగా చర్చించుకుంటున్నట్టు తెలుస్తోంది. రైతులు ఆరుగాలం కష్టపడితే తప్ప.. నాలుగువేళ్లు నోటిలోకి వెళ్లే పరిస్థితి ప్రస్తుతం కనిపించట్లేదు. అలాంటిది భూస్వాములు, ధనిక రైతులకు ఉపయోగపడే డ్రోన్లను సామాన్య, పేద, మధ్యతరగతి, కౌలు రైతులకు అందుబాటులోకి తెస్తామని ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదమేనని రైతుసంఘాలు సైతం విమర్శిస్తున్నాయి.

ఆసక్తి చూపని రైతులు

వ్యవసాయ డ్రోన్ల కొనుగోలుకు జిల్లా రైతులు పెద్దగా ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. ఇప్పటి వరకు ప్రభుత్వం డ్రోన్ల ధరలు ప్రకటించక పోవడం, సబ్సిడీ ఎంత ఇస్తుందన్న వంటి విషయాలను తెలియజేయకపోవడంతో డ్రోన్ల కొనుగోలుకు రైతులు ఆసక్తి చూపట్లేదు. ప్రస్తుతం మార్కెట్‌లో డ్రోన్ల ధర రూ.8లక్షలుపైమాటే. అంత మొత్తం వెచ్చించి కొనుగోలు చేయడానికి రైతులు ముందుకొచ్చే పరిస్థితి లేదు. తిరుపతి అగ్రికల్చర్ యూనివర్సిటీ ఉన్నప్పటికీ ఇప్పటి వరకు వీటిపై శిక్షణ ఇచ్చే సిబ్బంది లేకపోవడం గమనార్హం. ఏదో అడపాదడపా ఏడాదికి రెండుసార్లు రైతులను పిలిపించి, శిక్షణ ఇచ్చి మమ అనిపిస్తున్నారు.

37 మందికి శిక్షణ

మెకనైజ్డ్ అగ్రికల్చర్ పథకం కింద 32 మండలాల్లో 37 మందికి డ్రోన్ ఆపరేటింగ్‌లో ప్రభుత్వం శిక్షణ ఇచ్చింది. ప్రస్తుతం మండలానికి మూడు డ్రోన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. డ్రోన్ ఆపరేటర్ లేకపోవడంతో నిబంధనలను సడలించింది. మండలానికి ఒకరు చొప్పున అందుబాటులోకి తీసుకురావాలని అమరావతిలో శిక్షణ కూడా ఇచ్చింది. ప్రస్తుతానికి ఈ సీజన్‌లో పథకం అమలయ్యే దాఖలాలు కనబడటంలేదు. డ్రోన్ పైలెట్‌గా ఎంపికయ్యే అభ్యర్థికి సాగుభూమి తప్పనిసరిగా ఉండాలి. వ్యవసాయ డిప్లొమా, ఇంజనీరింగ్ చేసినవారు అర్హులు. 18 నుంచి 45 సంవత్సరాల వయసు వారిని ఎంపిక చేస్తుండటంతో ఎవరూ ఆసక్తి చూపలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. శిక్షణాకాలం 15 రోజుల తరువాత మూడేళ్ల పాటు సేవలు అందిస్తామని అంగీకార పత్రం అందజేయాలన్న నిబంధన ఉండటంతో చాలామంది యువకులు ముందుకు రాలేదన్నట్టుగా తెలుస్తోంది.

రాయితీ తక్కువ

డ్రోన్లపై ప్రభుత్వం ముందుగా 50 శాతం రాయితీని ప్రకటించింది. చిన్న, సన్నకారు రైతులకు మరింత రాయితీ కల్పిస్తామని చెప్పినట్లు రైతుసంఘాల నాయకులు పేర్కొంటున్నారు. ఐదుగురు రైతులను కలిపి ఒక కమిటీగా (సీహెచ్‌సీ గ్రూపు) ఏర్పాటుచేసి డ్రోన్ల కొనుగోలుకు ప్రభుత్వం రుణం ఇస్తామని ప్రకటించింది. ఒక్కో డ్రోన్ ఖరీదు రూ.10లక్షలు ఉంది. ప్రభుత్వం రూ.4లక్షలు రాయితీ ఇస్తామనీ, రూ.లక్ష కమిటిలోని రైతులు చెల్లించాలన్న నిబంధన పెట్టింది. మిగిలిన రూ.5లక్షలు బ్యాంకు ద్వారా రుణం ఇస్తామని వెల్లడించింది. కమిటీలోని ప్రతి ఒక్కరు రూ.20 వేలు చొప్పున పెట్టుబడి పెట్టాల్సి ఉంది. కరువు జిల్లాలో 50శాతం మంది చిన్న, సన్నకారు రైతులే ఉన్నారు. జిల్లాలో 10 ఎకరాల పొలం కలిగిన వారు 25 శాతం మాత్రమే ఉన్నారు. తక్కువ భూమి ఉన్న రైతులు డ్రోన్ వినియోగానికి ఆసక్తి చూపడంలేదు.

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం: సుబ్బారావు, జిల్లా వ్యవసాయ అధికారి

రైతులు సాగుచేసిన పంటలకు పురుగు మందులు, ఎరువులు పిచికారీ చేసేందుకు డ్రోన్ వ్యవస్థను ప్రభుత్వం అందుబాటులోకి తెస్తోంది. డ్రోన్లపై జిల్లాలోని 32 మండలాల రైతులకు వ్యవసాయశాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాం. ఇప్పటివరకు 37 మందికి శిక్షణ ఇచ్చాం.

ఆదరిస్తే.. అక్కున చేర్చుకున్నారు..


సభకు తరలి వచ్చిన మహిళలు

- ఎన్టీఆర్ ఇక్కడి నుంచే గెలిచి.. సీఎం అయ్యారు..
- ఇందిరాగాంధీ బర్తరఫ్ చేస్తే కొత్తచెరువు నుంచే ఉద్యమం మొదలైంది..
- బాలయ్యను గెలిపించారు..
- అనంత ప్రజల అభివృద్ధికి టీడీపీ ఎప్పుడూ ముందుంటుంది..
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్
- కొత్తచెరువు, కదిరిలో శంఖారావం సభలకు హాజరు
- భారీగా హాజరైన శ్రేణులు, జనం




కదిరిలో టీడీపీ నేతలతో కలిసి నారా లోకేశ్ అభివాదం

ధర్మవరం/కొత్తచెరువు, మార్చి 8: ఆదరిస్తే.. అనంత ప్రజలు అక్కున చేర్చుకున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కొనియాడారు. నందమూరి తారక రామారావును గెలిపించి, ముఖ్యమంత్రిని చేసిన ఘనత అనంత ప్రజలది అన్నారు. బాలయ్యను ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారన్నారు. ఇందిరాగాంధీ.. ఎన్టీఆర్‌ను బర్తరఫ్ చేస్తే ఉమ్మడి రాష్ట్రంలోనే ఉద్యమం మొదలైంది కొత్తచెరువు గడ్డపైనే అన్నారు. ఆయన కోసం ఇద్దరు ప్రాణాలు అర్పించడం, మరో ఆరుగురు గాయపడ్డారన్నారు. అలాంటి కొత్తచెరువులో శంఖారావం పూరించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నారా లోకేశ్ జిల్లా పర్యటనలో భాగంగా రెండోరోజు శుక్రవారం పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల్లో శంఖారావం సభలు నిర్వహించారు. పుట్టపర్తి నియోజకవర్గానికి సంబంధించి కొత్తచెరువు మండల కేంద్రంలో ధర్మవరం రహదారి పక్కన శంఖారావం బహిరంగ సభను మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. తొలుత టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి నారా లోకేశ్ పూలమాల వేసి, నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... టీడీపీ హయాంలో పుట్టపర్తి ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. జగన్ పాలనలో అభివృద్ధి అటకెక్కిందన్నారు. నియోజకవర్గంలో పాదయాత్ర సందర్భంగా జగన్.. పుట్టపర్తిని టూరిజం హబ్‌గా మారుస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. పుట్టపర్తిలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. మారాల రిజర్వాయర్‌ను టీడీపీ హయాంలో పూర్తి చేస్తే.. అనుబంధంగా పంట కాలువలు తవ్వుతామని చెప్పి నేటికీ జగన్ నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి అవినీతి కుంట అని ఎద్దేవా చేశారు. ఆయన పుట్టపర్తి నియోజకవర్గాన్ని దోచుకునేందుకు వచ్చారన్నారు. లేఔట్లు వేసిన వారి నుంచి కప్పం కట్టించుకోలేదా, ప్రతిపనికీ రేటు ఫిక్స్ చేయలేదా అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గంలోని చెరువులకు హంద్రీనీవా కాలువ ద్వారా నీరిస్తామని చెప్పారన్నారు. ఒక్క చెరువుకైనా ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. రేషన్‌బియ్యం, భూ పట్టాల్లో అవినీతికి పాల్పడ్డారంటూ ఆరోపించారు. జగన్‌కు, ఎమ్మెల్యే దుద్దుకుంటకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి, టీడీపీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

193 చెరువులకు నీరిస్తాం

టీడీపీ అధికారంలోకి రాగానే పుట్టపర్తి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని లోకేశ్ హామీ ఇచ్చారు. బుక్కపట్నం చెరువు నిర్వాసిత రైతులను ఆదుకుంటామనీ, మూడు మండలాలను కలుపుతూ రింగ్‌రోడ్డు, 193 చెరువులకు నీరందించే బాధ్యత టీడీపీ,జనసేన ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లేక యువతీయువకులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారన్నారు. పుట్టపర్తి సమీపంలో పరిశ్రమలు ఏర్పాటు చేయించి, వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యత తీసుకుంటానన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే టిడ్కో ఇళ్లను పూర్తి చేసి, లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.



కందికుంటకు సూపర్ సిక్స్ కిట్ అందజేస్తున్న లోకేశ్, యువనేతతో పల్లె


కొత్తచెరువు సభలో ఉత్తమ కార్యకర్త ప్రశంసాపత్రాలను చూపుతున్న దృశ్యం


రత్నాకర్‌తో లోకేశ్..


కొత్తచెరువు సభలో మహిళా కార్యకర్త ఉత్సాహం




కదిరి సభలో అభిమానుల ఉత్సాహం..

కదిరి అభివృద్ధికి లోకేశ్ హామీ

కదిరి: పట్టణంలోని కొత్త బైపాస్ రోడ్డు వద్ద శంఖారావం సభను నిర్వహించారు. కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ అధ్యక్షత వహించారు. పార్టీవ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ.. లక్ష్మీనరసింహస్వామి ఆలయమున్న కదిరి పుణ్యభూమి అన్నారు. కదిరి ప్రజల జోషే వేరన్నారు. కదిరి నియోజకవర్గాన్ని జీవితాంతం గుర్తు పెట్టుకుంటానన్నారు. పాదయాత్ర సందర్భంగా ఓ తాత తన చేయి పట్టుకుని చేయి నొప్పి వచ్చేవరకు వదలలేదన్నారు. కదిరిని టీడీపీ రూ.1200 కోట్లతో అభివృద్ధి చేసిందన్నారు. షాదీమహల్, కమ్యూనిటీ హాల్, ఇండోర్ స్టేడియం కట్టామన్నారు. డ్యామ్‌లు, బస్టాండు, సీసీ, బీటీ రోడ్లు, తాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేశామన్నారు. జగన్ పాదయాత్ర సందర్భంగా భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. నేటికీ ఆ ఊసేలేదన్నారు. ఒక్క పరిశ్రమ తీసుకురాలేదన్నారు. ఆస్పత్రిని అభివృద్ధి చేయలేదన్నారు. ఎమ్మెల్యే సిద్దారెడ్డి అవినీతిలో సిద్ధహస్తుడన్నారు. సోలార్ పార్కులో రూ.8 కోట్లు వసూలు చేసిన ఘనత ఎమ్మెల్యేదే అన్నారు. ఏపని చేయాలన్నా కమీషన్ ఇవ్వాల్సిందేనన్నారు. చివరకు లక్ష్మీనరసింహస్వామి డబ్బు కూడా కాజేసిన వ్యక్తి ఎమ్మెల్యే అన్నారు. 'దేవుడితో పెట్టుకున్నావ్.. నీపని గోవిందా' అంటూ ఎమ్మెల్యేని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చాక హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. టమోటా, వేరుశగన రైతులను ఆదుకుంటామన్నారు. ఉపాధికోసం ఇతర దేశాలకు వెళ్లేవారికి ఇక్కడే శిక్షణ ఇచ్చి, రాష్ట్రంలో, స్థానికంగా జీవనోపాధి కల్పిస్తామన్నారు. రానున్న 40 రోజులు ప్రతి కార్యకర్త చురుగ్గా పనిచేసి, టీడీపీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. అనంతరం కార్యకర్తలతో టీడీపీ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారధి, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, జనసేన కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జి భైరవప్రసాద్, టీడీపీ నాయకులు అత్తార్‌చాంద్‌బాషా, పవన్‌కుమార్‌రెడ్డి, పెద్దసంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

- ఇద్దరి మృతి

తాడిమర్రి, మార్చి8: మండలంలోని దాడితోట సమీపాన ఆర్టీసీ బస్సు అతి వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. అనంతపురం జిల్లా కూడేరు మండలం అంతరగంగ గ్రామానికి చెందిన మహేశ్ (35).. అనంతపురంలో నివాసముంటున్న సాంబమూర్తి(61)తో కలిసి బైక్‌లో శుక్రవారం ఉదయం తాడిమర్రి మండలం చిల్లవారిపల్లికి వెళ్లాడు. కాటకోటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆ తరువాత పులివెందుల దగ్గరున్న బలపనూరు గ్రామానికి వెళ్లడానికి దాడి తోటకు చేరుకున్నారు. అక్కడి నుంచి సమీపంలోని బైపాసు రోడ్డువైపునకు బయలుదేరారు. కొద్ది దూరం వెళ్లాక ఎదురుగా వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు అదుపుతప్పి ఢీకొట్టింది. ప్రమాదంలో మహేశ్ అక్కడికక్కడే మృతి చెందగా... సాంబమూర్తి కోమాలోకి వెళ్లాడు. ఆ సమయంలో ఆ దారిలోనే వెళ్తున్న తాడిమర్రి ఎస్ఐ నాగస్వామి.. పోలీసు వాహనంలోనే సాంబమూర్తిని అంబులెన్స్ వరకు తరలించి అక్కడి నుంచి అనంతపురం సవేరా ఆస్పత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం ఆయన మృతి చెందాడు. వెల్డింగ్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న మహేశ్‌కు భార్య తేజస్వినితో పాటు నాలుగు సంవత్సరాల వయసు గల కుమారుడు మానసతేజ్ ఉన్నారు. ప్రస్తుతం తేజస్విని మూడు నెలల గర్భిణి అని బంధువులు తెలిపారు. సాంబమూర్తి కుటుంబ వివరాలు తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బస్సు డ్రైవర్ పవన్‌కుమార్ అతి వేగంగా నడపడంతోనే ప్రమాదం జరిగినట్టు ప్రయాణికులే ఫిర్యాదు చేశారు. దీంతో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.


మహేశ్(ఫైల్)


రోదిస్తున్న కుటుంబీకులు

చీనీకాయలు టన్ను రూ.20వేలు

అనంతపురంరూరల్,మార్చి 8: అనంతపురం వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.20వేలు, కనిష్ఠంగా రూ.9వేలు, సరాసరి రూ.15వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. మార్కెట్‌కు మొత్తానికి 276 టన్నుల చీనీకాయలు వచ్చాయన్నారు.

ఇంజనీర్లు లేక ఇక్కట్లు..!

- జేఈల కొరత ఉన్నా డీఈఈలుగా అదనపు బాధ్యతలు
- పనిలేని విభాగాల్లో ఖాళీగా కొందరు..
- సర్దుబాటు చేయని ఉన్నతాధికారులు
- మందగించిన అభివృద్ధి పనులు

అనంతపురం, సిటీ, మార్చి 8: అసలే సిబ్బంది కొరత.. మళ్లీ వారికి అదనపు బాధ్యతలు. అభివృద్ధి మందగిస్తున్నా పట్టించుకోని అధికారులు.. ఇలా పంచాయతీరాజ్ శాఖలో గందరగోళం నెలకొంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖలో ఇన్‌చార్జిలుగా విధులు నిర్వహిస్తున్న కొందరు అధికారులు అభివృద్ధి పనులపై దృష్టి పెట్టకపోగా.. వివిధ రూపాల్లో పెత్తనం ప్రదర్శిస్తున్నారు. మండల ఇంజనీర్ల కొరత ఉన్నప్పటికీ కొందరు జేఈలకు డీఈఈలుగా ఇన్‌చార్జి బాధ్యతలు కట్టపెట్టడంతో మండల ప్రాంతాల్లో ఇంజనీర్ల కొరత ఏర్పడింది. దీంతో అభివృద్ధి పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఆ శాఖ ఉన్నతాధికారులు సైతం క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనుల నాణ్యతపై దృష్టి పెట్టడం లేదు. పని తక్కువగా ఉండే క్యాసీ, పీఐయూ విభాగాలకు మాత్రం ఇంజనీర్లు, డీఈఈల కొరత లేకుండా కేటాయించడంతో లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటూ.. ఖాళీగా కూర్చున్నారనే విమర్శలు ఆ శాఖలోనే వినిపిస్తున్నాయి. కొందరైతే డెప్యుటేషన్‌పై కూడా ఆయా విభాగాల్లో పనిచేస్తుండటం విస్మయం కలిగిస్తోంది. ఇప్పటికైనా ఆశాఖ ఉన్నతాధికారులు, ఉమ్మడి జిల్లా కలెక్టర్లు స్పందించి సర్దుబాటు చేయడంతోపాటు రెగ్యులర్ డీఈఈలను కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

డీఈఈలుగా అదనపు బాధ్యతలు

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 63 మండలాల్లో నిబంధనల ప్రకారం.. ఒక్కో మండలానికి ఒక మండల ఇంజనీర్ (జేఈ) ఉండాలి. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 40 మంది మాత్రమే ఉన్నారు. మిగిలిన 23 మండలాలకు జేఈలు లేరు. ఈ 40 మందిలో కొందరికి రెండు, మూడు మండలాల అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయాప్రాంతాల్లో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయింది. ఈ సమయంలో పని తక్కువగా ఉన్న క్యాసీ, పీఐయూ విభాగాల నుంచి జేఈలను కేటాయించకపోగా.. ఉన్న 40 మందిలోనే.. కొందరు జేఈలకు డీఈఈలుగా ఇన్‌చార్జి పదవులు కట్ట బెట్టారు. అభివృద్ధి పనులు అటుంచి డీఈఈ హోదాలో సేద తీరుతున్నారనే విమర్శలు లేకపోలేదు. శాఖలోని పలు విభాగాల్లో ఆఫీస్ డీఈఈలుగా పాతుకుపోవడంతో రెగ్యులర్ డీఈఈల కొరత మరింత ఎక్కువైందని ఆశాఖ వర్గాలు వాపోతున్నారు.

పని లేకున్నా పాతుకుపోయారు...

ప్రభుత్వంతో పాటు ఆశాఖ కమిషనర్లు, ఆయా జిల్లాల కలెక్టర్లు నిత్యం సమీక్షలు, వీసీలు జరుపుతున్నా అభివృద్ధి మం దగించిందని అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. మండల ఇంజనీర్ల (జేఈ)ల కొరత ఉన్న ప్రాంతాలకు జేఈలను కేటాయించి పనుల్లో పురోగతి పెంచడం లేదు. పని తక్కువగా ఉన్న క్యాసీ, పీఐయూ విభాగాల్లో పుష్కలంగా ఉన్న కొందరు జేఈలతో పాటు డీఈఈలనైనా కేటాయించి మండల ప్రాంతాల్లో అభివృద్ధి పనుల్లో పురోగతిని పెంచే దిశగా ఆలోచన చేయకపోవడం విడ్డూరం. సర్దుబాటు చేయకపోవడంతో ఏళ్ల తరబడి పాతుకుపోయారనే విమర్శలు లేకపోలేదు.

ఉమ్మడి జిల్లాలో పరిస్థితి ఇలా..

అనంతపురం జిల్లాలో జేఈ పోస్టు ఖాళీలు :	12
శ్రీ సత్యసాయి జిల్లాలో జేఈ పోస్టు ఖాళీలు :	11
ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండల ఇంజనీర్లు :	40
ఉమ్మడి జిల్లా పీఐయూ విభాగంలో ఇంజనీర్లు :	18
ఉమ్మడి జిల్లాలో క్యాసీ విభాగంలోని ఇంజనీర్లు :	12


పంచాయతీ రాజ్ శాఖ జిల్లా కార్యాలయం

కుంటుపడిన అభివృద్ధి

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే.. 14 నియోజకవర్గాల్లో కేవలం మూడు నియోజకవర్గాల్లో మాత్రమే 80శాతం పురోగతి ఉన్నట్లు అధికార లెక్కలు చెప్తున్నాయి. మిగిలిన నియోజకవర్గాల్లో 50శాతం కూడా పనులు దాటలేదని తెలిసింది. మరికొన్నింటిలో 40శాతం పనులు కూడా జరగకపోవడం దారుణం. ఇంతలా అభివృద్ధి ఆగిపోయినా.. సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఉద్యోగుల సర్దుబాటు విషయంలో మౌనం ప్రదర్శించడంపై పలు సందేహాలు కలుగుతున్నాయి. ఇదిలా ఉండగా.. కొందరు జేఈలు, డీఈఈలు మండల ప్రాంతాల్లో పనిచేయడం భారంగా భావించి పైరవీలు..సిపార్సులతో పని తక్కువగా ఉన్న క్యాసీ, పీఐయూ విభాగాల్లో చేరిపోయారని ఆశాఖ వర్గాలే ఆరోపిస్తున్నాయి.

అదనపు బాధ్యతలు వాస్తవమే...

ఈరస్వామి. పంచాయతీ రాజ్ శాఖ ఎస్ఈ



ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డీఈఈల కొరతతో కొందరు జేఈలకు ఇన్‌చార్జి డీఈఈలుగా బాధ్యతలు అప్పగించడం వాస్తవమే. మండలాల్లో జేఈల కొరత ఉంది. డీఈఈలుగా బాధ్యత తీసుకుని పురోగతి లేకున్నా.. స్థాయిని విస్మరించి ప్రవర్తిస్తుంటే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. నేను కొత్తగా వచ్చాను. ఎక్కడైనా నిబంధనలు అతిక్రమించి విధులు కొనసాగిస్తుంటే పరిశీలించి సర్దుబాటు చేస్తాం. శాఖాపరంగా ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను ప్రభుత్వానికి నివేదించాం.

శింగనమలలో డెంగీ విజృంభణ

- ఆస్పత్రుల్లో చేరిన చిన్నారులు
- ఆందోళనలో తల్లిదండ్రులు


చికిత్స పొందుతున్న చిన్నారులు

శింగనమల, మార్చి 8: మండలంలోని పలు గ్రామాల్లో 20 రోజులుగా డెంగీ విజృంభిస్తోంది. అనేకమంది చిన్నారులు డెంగీ జ్వరంతో విలవిల్లాడుతున్నారు. ఒక్కసారిగా రక్తకణాలు తగ్గిపోవడంతో చిన్నారుల తల్లిదండ్రులు ప్రైవేట్ ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారు. శింగనమల గొల్లవీధికి చెందిన చిన్నారులు కుందర్‌యాదవ్, మంగళ యశ్వంత్ కుమార్, ఆనందరావు పేట గ్రామానికి చెందిన చిన్నారి అశ్విత, సీ.బండమీదపల్లికి చెందిన చరణ్ డెంగీతో అనంతపురం పెద్ద ఆసుపత్రి, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. డెంగీ బాధితులతో శింగనమల ఆసుపత్రి కిటకిటలాడుతోంది. శింగనమల కమ్యూనిటి హెల్త్ ఆసుపత్రి, తరిమెల ప్రాథమిక కేంద్రంలో రాత్రి సమయాల్లో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో పిల్లలను జిల్లా కేంద్రం, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేర్పిస్తున్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో ఎక్కడ చూసినా అపరిశుభ్రత ఉండటంతోనే పిల్లలు డెంగీ బారిన పడుతున్నారని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి గ్రామాల్లో అపరిశుభ్రతను తొలగించేలా.. ఆస్పత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలి

- జైబీమ్ పార్టీ పులివెందుల ఇన్‌చార్జి దస్తగిరి

రాప్తాడు, మార్చి 8: ప్రసన్నాయపల్లి సమీపంలో 123-2బిలో దళితులు వేసుకున్న గుడిసెలకు నిప్పు పెట్టి... దళితులపై దాడులకు పాల్పడిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని జై బీమ్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ దస్తగిరి డిమాండ్ చేశారు. వైసీపీ నాయకుల దాడిలో గాయపడిన దళితులను దస్తగిరి శుక్రవారం పరామర్శించారు. అనంతపురం నగరంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ భూమిలో గుడిసెలు దళితులు వేసుకుంటే వైసీపీ నాయకులు దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఇళ్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుంటే ఇంత దౌర్జన్యం చేస్తారా అని ప్రశ్నించారు. ఆ భూమి ప్రభుత్వ భూమి అని రెవెన్యూ అధికారులే నిర్ధారించారని, ఆ భూమిలో గుడిసెలు వేసుకుంటే ఎందుకు దాడులకు పాల్పడ్డారని ప్రశ్నించారు. జైబీమ్ పార్టీ కార్యకర్తలకు ఎక్కడ అన్యాయం జరిగినా వెళ్లి ప్రశ్నిస్తామని తెలిపారు. వివేకానంద హత్య కేసులో నిందితుడు వచ్చాడని ప్రకాష్‌రెడ్డి ప్రెస్ మీట్‌లో చెప్పడం దుర్మార్గమన్నారు. దళితులపై దౌర్జన్యంగా దాడులు చేస్తే నిందితులకు బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన వారిపై 305, 307 సెక్షన్ల కింద నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలన్నారు.


అనంతపురంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న దస్తగిరి



ధర్మవరం పట్టణంలోని కొత్తపేట శివాలయంలో ప్రత్యేక అలంకరణలో శివుడు



కొత్తపేట శివాలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు



శివనగర్‌లోని ఆలయంలో ప్రత్యేకాలంకరణలో పరమేశ్వరుడు

పరమేశ్వరా.. పాహిమాం..

- భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి
- శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్: మహాశివ రాత్రి పర్వదిన వేడుకలను శుక్రవారం ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పుట్టపర్తి, కదిరి, ధర్మవరం నియోజకవర్గాల్లోని అన్ని పట్టణాలు, మండలకేంద్రాలు, గ్రామాల్లో వేడుకలను ఘనంగా జరిపారు. శైవక్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. శివరాత్రి సందర్భంగా ఆయా ఆలయాల్లో అర్చకులు ఉదయాన్నే మూలవిరాట్‌లకు క్షీరాభిషేకం, రుద్రాభిషేకం, గంధాభిషేకం, పంచామృతాభిషేకం చేసి ప్రత్యేక పూలు, ఆభరణాలతో అలంకరణలు చేశారు. తర్వాత విశేష పూజలు జరిపారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామి దర్శనం చేసుకుని అర్చనలు చేయించారు. ఉదయం నుంచే క్యూలైన్లలో బారులు తీరారు. వారు చేసిన శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఆలయ ప్రాంగణాల్లో మహిళలు దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. శివరాత్రి సందర్భంగా పలు అమ్మవార్ల ఆలయాల్లోనూ ప్రత్యేక పూజలు జరిగాయి. శివాలయాలన్నీ విద్యుద్దీపాల అలంకరణలతో కాంతులీనాయి. పలుచోట్ల సాయంత్రం సమయంలో పార్వతీ పరమేశ్వరుడి ఉత్సవ విగ్రహాలను రథాల్లో ఉంచి పురవీధుల్లో ఊరేగింపు చేశారు. అలాగే రాత్రి 9 గంటలకు కల్యాణోత్సవం, 12 గంటలకు లింగోద్భవ అభిషేకాలతో పాటు యామపూజలు జరిపారు. రాత్రి భక్తుల జాగరణ కోసం ఆలయాల్లో భజన కార్యక్రమాలు, పౌరాణిక నాటకాలు, తోలుబొమ్మలాటలు, హరికథ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా తాడిమర్రి మండలం చిల్లవారిపల్లిలోని కాటికోటేశ్వర స్వామి ఆలయం, నంబులపూలకుంట మండలం గూటిబైలు వద్దగల తిమ్మమ్మ మర్రిమాను క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. స్థానికులే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి సైతం పెద్దఎత్తున తరలివచ్చారు.



పుట్టపర్తిలోని సాయికుల్వంత్ హాల్‌లో శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న భక్తులు



తాడిమర్రి మండలం చిల్లవారిపల్లిలో ప్రత్యేకాలంకరణలో కాటకోటేశ్వరుడు



కొత్తచెరువులో అలంకరణలో సంగమేశ్వరుడు



తనకల్లు మండలం కనసానిపల్లి వద్ద ప్రత్యేకాలంకరణలో భైరాగిస్వామి



పుట్టపర్తిలో పరమశివుడికి అలంకరణ



ఎన్‌పీకుంట మండలం గూటిబైలులో తిమ్మమాంబ అమ్మవారికి బోనాలు తీసుకెళ్తున్న భక్తులు



నంబులపూలకుంట శివాలయంలో స్వామికి అలంకరణ

ఘనంగా పెద్దమ్మ జాతర



పల్లకిలో ఊరేగుతున్న పెద్దమ్మతల్లి

ముదిగుబ్బ, మార్చి8: మండలంలోని పాతూరిలో వెలసిన పెద్దమ్మ అమ్మవారి జాతర శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. మొదటిరోజు మహాశివరాత్రి పర్వదినం ఉండడంతో అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అలాగే అమ్మవారిని ప్రత్యేక పూలతో, వెండి ఆభరణాలతో అలంకరించి విశేష పూజలు జరిపారు. రాత్రి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, భజనల నడుమ గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో గ్రామప్రజలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. శనివారం తెల్లవారుజామున ఊరి పొలిమేరలో ఉన్న నల్లలమ్మ ఆలయం వద్ద రెండో రోజు జాతర నిర్వహిస్తారు.

ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై లోకేశ్‌కు ఫిర్యాదు

పుట్టపర్తిరూరల్ మార్చి 8: మండలంలో ఎంతో కాలం నుంచి నిరుపేద రైతులు అనుభవంలో ఉన్న ప్రభుత్వ భూములను వారి నుంచి వైసీపీ నాయకులు లాక్కొని పట్టాలు తెచ్చుకున్నారని పెడపల్లి మాజీ సర్పంచు శ్రీరాంనాయక్, టీడీపీ మండల కన్వీనర్ విజయ్‌కుమార్, పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేశారు. కొత్తచెరువు మండలకేంద్రంలో శుక్రవారం జరిగిన శంఖారావం సభలో వారు లోకేశ్‌ను కలిసి మాట్లాడారు. పెడపల్లి, గువ్వల గుట్టపల్లి గ్రామాల పరిధిలో దాదాపు 80 ఎకరాలు రెవెన్యూ భూమి అన్యాక్రాంతమైందని, గతంలో అనుభవంలో ఉన్న పేద రైతులను కాదని వైసీపీ నాయకులు పట్టాలు మంజూరు చేయించుకున్నారని తెలియజేశారు. అధికారులు ఓ నాయకుడికి సుమారు 30 ఎకరాల భూమిని కేటాయించి పేదలకు అన్యాయం చేశారని వాపోయారు. ఈ విషయంపై స్పందించిన నారాలోకేశ్ తెలుగుదేశం అధికారంలోకి రాగానే అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకుని అనుభవంలో ఉన్న రైతులకే అందజేస్తామని హామీ ఇచ్చారు.

శంఖారావం సభకు తరలిన వడ్డెర్లు



శంఖారావానికి తరలి వెళ్తున్న వడ్డెర సంఘం నాయకులు

పుట్టపర్తి, మార్చి 8 : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ కొత్తచెరువు మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన శంఖారావం సభకు నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి ఆ పార్టీకి చెందిన వడ్డెర్లు భారీగా తరలివెళ్లారు. వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లెల జయరాం ఆధ్వర్యంలో పుట్టపర్తి, బుక్కపట్నం, నల్లమాడ మండలాల నుంచి వడ్డెర కులస్థులు తరలి వెళ్లారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పల్లపు జయచంద్రమోహన్, వేణుగోపాల్‌తోపాటు పలువురు ఉన్నారు.

పలువురు కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు



కార్యకర్తకు ప్రశంసాపత్రం అందజేస్తున్న నారా లోకేశ్

ఓబుళదేవర చెరువు, మార్చి 8: టీడీపీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలు ఎప్పుడూ గుర్తుండిపోతారని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పేర్కొన్నట్లు ఐటీడీపీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పొగాకు షాన్వాజ్ పేర్కొన్నారు. కొత్తచెరువులో శుక్రవారం జరిగిన శంఖారావం సభలో లోకేశ్ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందించారన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టినందుకుగాను అభినందించి వాటిని అందజేశారన్నారు. ప్రశంసాపత్రాలు అందుకున్నవారిలో తనతో పాటు చికెన్ షానూ, సౌదీ నాగరాజు, జ్యోతి, గండికోట ఇర్షాద్ ఉన్నారన్నారు. ఈ గుర్తింపు మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి ద్వారా లభించిందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు.

క్వారీలో రాయిపడి మహిళ మృతి

లేపాక్షి, మార్చి 8 : మండలపరిధిలోని మామిడిమాకులపల్లి చివర గుట్టలో ఏర్పాటు చేసిన క్వారీలో శుక్రవారం రాళ్లు పేల్చారు. ఈ పేలుడు జరిగినప్పుడు అందులోని పెద్ద బండరాయి ఓ మహిళ తలకు తగిలి మృతిచెందింది. ఎస్‌ఐ గోపి తెలిపిన వివరాల మేరకు... గుట్టపై ఏర్పాటు చేసిన క్వారీలో కార్మికులకు వంట చేయడానికి మామిడి మాకులపల్లికి చెందిన ఈడిగ రమణమ్మ(55) వెళ్లింది. ఆమె క్వారీవద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు లో వంట చేస్తుండగా సిబ్బంది నిర్లక్ష్యంగా క్వారీలో పేలుళ్లు చేపట్టారు. అందులోని రాయి రేకులషెడ్డుపై పడి ఆమెతలపై పడింది. దీంతో ఆమె తల రెండుగా చీలిపోయి అక్కడికక్కడే మృతిచెందింది. సిబ్బంది నిర్లక్ష్యంగా పేలుళ్లు చేపట్టడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నూ ఈ పేలుళ్ల వల్ల పశువుల కాపరులకు గాయాలైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపానపోలేదని, క్వారీ సిబ్బంది నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలైందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే క్వారీ పనులు నిలిపివేయాలని వారు అన్నారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ గోపి తెలిపారు.

మహిళల కోసం 'కలలకు రెక్కలు'

పెనుకొండ టౌన్, మార్చి 8 : మహిళలను మరింత అభివృద్ధి చేసేవిధంగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ' కలలకు రెక్కలు' అనే సరికొత్త పథకాన్ని ముందుకు తీసుకొచ్చారని తెలుగునాడు అంగన్‌వాడీ, డ్వాక్రా కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగమణి అన్నారు. టీడీపీ స్థానిక కార్యాలయంలో ఆమె శనివారం పథకానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. డబ్బుకొరతతో ఏ ఆడబిడ్డా చదువు వదిలిపెట్టి ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో ఈ పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. ఇంటర్ పూర్తిచేసిన ఆడపిల్లలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చన్నారు.

గుర్తు తెలియని వ్యక్తుల దాడి

- ఒకరికి తీవ్ర గాయాలు

హిందూపురం అర్బన్, మార్చి 8: హిందూపురం మండలం కొటిపి గ్రామంలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తుల దాడిలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. బంధువులు తెలిపిన మేరకు... కొటిపికి చెందిన అశ్వత్థప్ప మద్యం తాగి గ్రామం పొలిమేరలో రోడ్డు పక్కన కూర్చుని ఉన్నట్లు గ్రామస్థులు బంధువులకు తెలిపారు. అయితే అర్ధరాత్రి సమయంలో రోడ్డు పక్కన ఎవరో రక్తపు మడుగులో పడిఉన్నాడని గ్రామస్థులు మాట్లాడుకుంటుండగా బంధువులు అక్కడకు వెళ్లారు. అతడు తన అన్న అశ్వత్థప్ప అని బాధితుడి తమ్ముడు తిమ్మయ్య నిర్ధారించాడు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బండరాయి తో తలపై, కాలిపై కొట్టడంతో తీవ్రంగా గాయాలపాలై అక్కడే పడి ఉన్నట్లు బంధువులు తెలిపారు. అతడిని 108 సాయంతో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. డ్యూటీ డాక్టర్ ప్రథమ చికిత్స చేసి అనంతపురం రెఫర్ చేశారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

నల్లచెరువు, మార్చి 8: మండలంలోని గురుజువాండ్లపల్లి బస్‌స్టాప్‌లో రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తిని స్కార్పియో వాహనం ఢీకొట్టింది. దీంతో అతడికి తీవ్రగాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. ఓరువాయికి చెందిన వెంకటరమణ తనకల్లుకు వెళ్లాల్సి ఉండగా.. పొరపాటున గురుజువాండ్లపల్లి బస్టాప్ వద్ద బస్సు దిగాడు. అక్కడ రోడ్డు దాటుతుండగా.. స్కార్పియో వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టి వెళ్లిపోయింది. జోగన్నపేటకు చెందిన సాంబశివ ప్రమాదాన్ని గమనించి వెళ్లిపోతున్న స్కార్పియో వాహనాన్ని మండ్లిపల్లి వద్ద పట్టుకుని తనకల్లు పోలీసులకు అప్పగించారు. గాయపడిన వ్యక్తిని స్థానికులు 108లో కదిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం కుటుంబసభ్యులు మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కానిస్టేబుల్ విజయ్ కుమార్ తెలిపారు.

శివాలయానికి టైల్స్ వితరణ

నల్లమాడ, మార్చి 8: మండలకేంద్రంలోని నాగలకట్ట శివాలయానికి శుక్రవారం నల్లమాడకు చెందిన పొరకల వెంకటరమణ కుమారుడు క్రాంతికుమార్‌గౌడ్ (చిన్నా) రూ.లక్ష విలువ చేసే టైల్స్ వితరణ చేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ తనవంతు సాయంగా ఆలయానికి టైల్స్ అందజేసినట్లు చెప్పారు. దాతకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..

టీడీపీలోకి 15 కుటుంబాల చేరిక



టీడీపీలో చేరిన వారితో పల్లె రఘునాథరెడ్డి, బీకే పార్థసారథి



టీడీపీలో చేరినవారితో కందికుంట వెంకటప్రసాద్

ఓబుళదేవరచెరువు, మార్చి 8: మండలంలోని సున్నంపల్లి పంచాయతీ పెద్దగుట్టపల్లి గ్రామానికి చెందిన 15కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పుట్టపర్తి పట్టణంలో శుక్రవారం వారు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పార్థసారధి సమక్షంలో చేరారు. పల్లె, పార్థసారధి వారికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కుటమి విజయానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. చేరినవారిలో విశ్వనాథ్‌రెడ్డి, అనిల్‌కుమార్, రమేష్, శివప్రసాద్, అభినంద, ప్రవీణ్‌కుమార్, చంద్రశేఖర్, నరేష్, రామచంద్ర, గంగులప్ప, భరత్, శివకుమార్, రాజు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. టీడీపీ మండల కన్వీనర్ జయచంద్ర, నాగేంద్ర, బ్రహ్మానందరెడ్డితోపాటు జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కందికుంట సమక్షంలో 30 కుటుంబాలు..

కదిరిఅర్బన్: మండలంలోని పట్నం పంచాయతీ ఏటిగడ్డ తండాకు చెందిన సుమారు 30 కుటుంబాల వారు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పట్టణంలోని నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కందికుంట వారికి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చేరినవారిలో తిరుపాల్‌నాయక్, రంగనాయక్, మంగేనాయక్, రమణనాయక్, నరసింహనాయక్, సురేష్‌నాయక్, పెద్దలక్ష్మీనాయక్, నారాయణస్వామినాయక్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పట్నం టీడీపీ నాయకులు కుప్పాల ప్రసాద్, మేడిశెట్టి లోకేష్, రాజశేఖర్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, రమణనాయక్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళాదినోత్సవం

ధర్మవరం, మార్చి8: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పట్టణంలోని పాఠశాలలు, కళాశాలల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కాకతీయ విద్యానికేతన్ పాఠశాలలో కరెస్పాండెంట్ శెట్టిపి నిర్మలా జయచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు కేక్ కట్ చేశారు. అనంతరం కరెస్పాండెంట్ మాట్లాడుతూ... ప్రస్తుతం మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో ప్రగతి సాధిస్తున్నారన్నారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళల్లో కాలానుగుణంగా చైతన్యం వస్తోందన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు సూర్యప్రకాశ్‌రెడ్డి,పద్మ తదితరులు పాల్గొన్నారు. నాట్యాచార్యులు బాబూబాలాజీ, కమలాబాలాజీ దంపతుల కుమార్తె రామలాలిత్య నాట్యంలో వివిధ రాష్ట్రాల్లో ప్రదర్శనలు చేసి 12 జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సాధించింది. ఇందుకు గాను ఆమెను బీజేపీ నాయకులు డిష్ రాజు, అరవిందరెడ్డి, గొట్లూరు చంద్ర, రాప్తాటి రాము, గంధమనేని నారాయణస్వామి, నబీరసూల్,మార్కెట్‌రహీం తదితరులు ఘనంగా సన్మానించారు. అలాగే సత్యకృప మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ప్రాముఖ్యత గురించి కళాశాల కరెస్పాండెంట్ డోలాపెద్దిరెడ్డి వివరించారు. తర్వాత కళాశాలలో ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ మల్లికార్జున, అధ్యాపకులు పాల్గొన్నారు.



కాకతీయ పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న టీచర్లు



నాట్యకళాకారిణి రామలాలిత్యను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

హెంజేరు సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బస్సులు

మడకశిర రూరల్ మార్చి 8: అమరాపురం మండలంలోని హేమావతి హెంజేరు సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం మడకశిర ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజరు రామసుబ్బయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మడకశిర నుంచి నాలుగు బస్సులు, గుడిబండ నుంచి నాలుగు, అమరాపురం నుంచి 10 ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

పెనుకొండ, మార్చి 8 : పెనుకొండ బాబయ్య దర్గా వంశపారంపర్య పీఠాధిపతి తాజ్‌బాబా ఆధ్వర్యంలో శనివారం బాబయ్యదర్గా సమీపంలోని సందల్‌మహాల్ వద్ద ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని బెంగళూరుకు చెందిన సప్తగిరి ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో గుండెకు సంబంధించి, మూత్ర పిండాలు, నరాలకు సంబంధించి, క్యాన్సర్ తదితర సమస్యలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. శిబిరానికి వచ్చే రోగులు గతంలో తమ వైద్య పరీక్షల రిపోర్ట్‌ను వెంట తీసుకురావాలన్నారు. కుల మతాలకు అతీతంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్యశ్రీ, ఆధార్‌కార్డు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. శస్త్రచికిత్సలకు ఎంపికైన రోగులను సప్తగిరి ఆసుపత్రికి వెళ్లేందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. వివరాలకు 8019240367, 9494933867 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

లోకేశ్‌ను కలిసిన మీడియా కోఆర్డినేటర్


లోకేశ్‌కు పుష్పగుచ్ఛం అంద జేస్తున్న చంద్ర మోహన్

హిందూపురం, మార్చి 8: శంఖారావం సభకు జిల్లాకు వచ్చిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను టీడీపీ హిందూపురం పార్లమెంట్ మీడి యా కోఆర్డినేటర్ చంద్రమోహన్ కలిశారు. లోకేశ్‌ను పుట్టపర్తిలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడి బాగా పనిచేయాలని ఎన్నికల్లో మీడియా కీలకమని లోకేశ్ సూచించినట్లు ఆయన తెలిపారు. మీడియా సేవలు ఉపయోగించుకోవాలని, అందుకు తగ్గట్టుగా మీడియా కోఆర్డినేటర్ పనిచేయాలని సూచించినట్లు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తుల దాడి

వ్యక్తికి తీవ్రగాయాలు


చికిత్స పొందుతున్న అశ్వత్థప్ప

హిందూపురం అర్బన్, మార్చి 8: హిందూపురం మండలం కొటిపి గ్రామంలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తుల దాడిలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడాడు. బంధువులు తెలిపిన మేరకు... కొటిపికి చెందిన అశ్వత్థప్ప మద్యం తాగి గ్రామం పొలిమేరలో రోడ్డు పక్కన కూర్చుని ఉన్నట్లు గ్రామస్థులు బంధువులకు తెలిపారు. అయితే అర్ధరాత్రి సమయంలో రోడ్డు పక్కన ఎవరో రక్తపు మడుగులో పడిఉన్నాడని గ్రామస్థులు మాట్లాడుకుంటుండగా బంధువులు అక్కడకు వెళ్లారు. అతడు తన అన్న అశ్వత్థప్ప అని బాధితుడి తమ్ముడు తిమ్మయ్య నిర్ధారించాడు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బండరాయితో తలపై, కాలుపై కొట్టడంతో తీవ్రంగా గాయాలపాలై అక్కడే పడి ఉన్నట్లు బంధువులు తెలిపారు. అతడిని 108 సాయంతో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. డ్యూటీ డాక్టర్ పరిశీలించి తలకు, కాలికి బలమైన గాయాలు అయ్యాయని ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య కోసం అనంతపురం రెఫర్ చేశారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

క్వారీలో రాయిపడి మహిళ మృతి


ఈడిగ రమణమ్మ (ఫైల్)

లేపాక్షి, మార్చి 8 : మండలపరిధిలోని మామిడిమాకులపల్లి చివర గుట్టలో ఏర్పాటు చేసిన క్వారీలో శుక్రవారం రాళ్ల పేల్చారు. ఈ పేలుడు జరిగినప్పుడు అందులోని పెద్ద బండరాయి ఓ మహిళ తలకు తగిలి మృతిచెందింది. ఎస్ఐ గోపి తెలిపిన వివరాల మేరకు... గుట్టపై ఏర్పాటు చేసిన క్వారీలో కార్మికులకు వంట చేయడానికి మామిడిమాకులపల్లికి చెందిన ఈడిగ రమణమ్మ(55) వెళ్లింది. ఆమె క్వారీవద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్డులో వంట చేస్తుండగా సిబ్బంది నిర్లక్ష్యంగా క్వారీలో పేలుళ్ల చేపట్టారు. అందులోని రాయి రేకులషెడ్డుపై పడి ఆమెతలపై పడింది. దీంతో ఆమె తల రెండుగా చీలిపోయి అక్కడికక్కడే మృతిచెందింది. సిబ్బంది నిర్లక్ష్యంగా పేలుళ్ల చేపట్టడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలోనూ ఈ పేలుళ్ల వల్ల పశువుల కాపరులకు గాయాలైన సంఘటనలు చోటుచేసుకున్నాయి. అయితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపానపోలేదని, క్వారీ సిబ్బంది నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలైందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే క్వారీ పనులు నిలిపివేయాలని వారు అన్నారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు.

అగళి ప్రీమియర్ లీగ్ సీజన్-1 క్రికెట్ టోర్నీ

అగళి, మార్చి 8: స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శివరాత్రి పండగ సందర్భంగా అగళి ప్రీమియర్ లీగ్ సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం నుంచి ఆదివారం వరకు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు గోవిందరాజు, రవి, మూర్తి, హరీష్‌లు తెలిపారు. జడ్పీటీసీ ఉమేష్ చేతులమీదుగా శుక్రవారం టోర్నమెంట్‌ను ప్రారంభించారు. మొదటి బహుమతి రూ.30వేలను రొళ్ల జడ్పీటీసీ అనంతరాజు, రెండో బహుమతి రూ.15వేలు అగళి జడ్పీటీసీ ఉమేష్, మూడో బహుమతి రూ.10వేలు అగళి ఎంపీపీ కోడిపల్లి కామరాజు తమ్ముడు గ్రీన్ భారత్ ఫౌండేషన్ మడకశిర తాలూకా అధ్యక్షుడు కామరాజులు బహుమానం ప్రకటించారు. ఈ మూడు రోజులపాటు క్రికెట్ క్రీడాకారులకు రామనపల్లికి చెందిన కాంతరాజు, మంజునాథ్ భోజన వసతి ఏర్పాటు చేశారు.


ప్రత్యేక అలంకరణలో పురంలోని శ్రీకంఠేశ్వరస్వామి


ఉమానర్మదేశ్వరస్వామి


దక్షిణామూర్తి


పెనుకొండలోని కాశీ విశ్వేశ్వరుడు


పెనుకొండ బోగసముద్రం చెరువులో ధ్యానముద్ర శివుడి విగ్రహం వద్ద భక్తుల సందడి

శంభో శంకర... హరహర మహాదేవ..!

- ఆలయాల్లో మార్మోగిన శివనామస్మరణ
- భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి

(ఆంధ్రజ్యోతి, న్యూస్‌నెట్‌వర్క్)

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలతో పాటు ఇతర ఆలయాలు శుక్రవారం భక్తులతో కిక్కిరిశాయి. హర హర మహాదేవ శంభో శంకర అనే శివనామ స్మరణతో మార్మోగాయి. హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ఆలయాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షతో మహాదేవుడిని దర్శించుకున్నారు. పెనుకొండ ఐముక్తేశ్వరస్వామి ఆలయంలో గిరిజా కల్యాణమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత, టీడీపీ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గోరంట్లలోని


విశేష అలంకరణలో హెంజేరు సిద్దేశ్వరస్వామి

సోమేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాన్ని శివమాల ధారులు ప్రత్యేక రథంపై నగరోత్సవం నిర్వహించారు. జిల్లాలో ప్రసిద్ధి గాంచిన అమరాపురం మండల పరిధిలోని హేమావతి హెంజేరు సిద్దేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పురష్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ మహాశివరాత్రిని పురష్కరించుకొని హెంజేరు సిద్దేశ్వరస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది అందరూ సంతోషంగా ఉండాలని పంటలు బాగా పండాలని పూజలు చేయించినట్లు తెలిపారు. ఆయా ఆలయాల్లో భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. రాత్రికి భక్తుల జాగరణ నిమిత్తం సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు ఏర్పాటు చేశారు.


ఐముక్తేశ్వరాలయంలో హోమాలు నిర్వహిస్తున్న వేద పండితులు


కురుబవాండ్లపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం


గోరంట్ల వాసవీ ఆలయంలో కుంకుమార్చలో పాల్గొన్న మహిళలు


కోన మల్లేశ్వరాలయంలో ప్రత్యేక అలంకరణలో శివుడు


మడకశిరలో భోగరామలింగేశ్వరస్వామి


చంద్రమౌళేశ్వరస్వామి



గుడిబండలో శివుడు, పార్వతి


పెనుకొండలోని ఐముక్తేశ్వరుడు


ఘనగిరి సోమేశ్వరుడు


గోరంట్ల సోమేశ్వరాలయంలో...


హెంజేరు సిద్దేశ్వరాలయంలో పూజలు చేయిస్తున్న డాక్టర్ సునీల్ కుమార్


అగళిలోని శివుడు


గోరంట్లలో సోమేశ్వరస్వామి నగరోత్సవంలో ఓ దృశ్యం

రాష్ట్రాన్ని అత్యాచారాలకు అడ్డాగా మార్చిన జగన్

మహిళా దినోత్సవంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత


మహిళలకు చీరలు అందజేస్తున్న సవిత

పెనుకొండ టౌన్, మార్చి 8 : వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు ఎన్నో జరిగాయని, ముఖ్యమంత్రి జగన్ ఏపీని అత్యాచారాలకు అడ్డాగా మార్చేశాడని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత విమర్శించారు. పట్టణంలోని టీడీపీ కార్యాల యంలో శుక్రవారం ఆమె తన తండ్రి పేరుతో ఏర్పాటుచేసిన ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ క్రమంలో ట్రస్ట్ తరుపున వెయ్యి మందికి చీరలను పంపిణీ చేశారు. అనంతరం మహిళలు సవితను సన్మానించారు. ఈ సందర్భంగా సవిత మాట్లాడుతూ... పార్టీ ఆవిర్భావం నుంచి మహిళలకు అన్నిరంగాల్లో సముచిత స్థానం కల్పించిన దేశంలోని ఏకైక పార్టీ టీడీపీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని, తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఏడాది కి రూ.15వేలు అందిస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలు అమలు చేస్తామన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో టీడీపీ ముగ్గురు మహిళలను అభ్యర్థులుగా ప్రకటించిందని, ఇదే కదా తెలుగుదేశం పార్టీ మహిళలకు ఇచ్చే గౌరవమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రొద్దం చంద్రమౌళి, చంద్రకాంతమ్మ, రమణమ్మ, పెద్దఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి సునీతను కలిసిన సవిత

పెనుకొండ టౌన్, మార్చి 8: మాజీ మంత్రి పరిటాల సునీతను పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవిత అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో పరిటాల ఘాట్ సందర్శించి ఆయన సమాధివద్ద పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ మంత్రి సునీతతో కలిసి పెనుకొండ నియోజకవర్గ రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

మండుతున్న ఎండలు


రాగిమేకల పల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో చింత చెట్టు కింద సేద తీరుతున్న గొర్రెలు

రొద్దం, మార్చి 8 : వేసవికాలం ప్రారంభంకావడంతో రొద్దంలో ఎండలు భగభగ మండుతున్నాయి. ఎండ తీవ్రతకు ప్రజలు బయటరావాలంటే భయపడుతున్నారు. గొర్రెలు, పశువుల కాపరులు వేసవి తాపంతో పాటు పశుగ్రాసం, నీరు దొరక్క అల్లాడిపోతున్నారు. ఉదయం 11గంటలకే గొర్రెల కాపరు లు చింతచెట్ల కిందకు గొర్రెలను తోలి సేద తీరుస్తున్నారు.

'మహిళాభివృద్ధే దేశాభివృద్ధి'

పెనుకొండ, మార్చి 8 : ప్రతి మహిళా విద్యావంతురాలై ఉన్నత శిఖరాలు అధిరోహించి అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని బహుజన చైతన్యవేదిక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది శివరామక్రిష్ణ పేర్కొన్నారు. స్థానిక గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర లీగల్ జాయింట్ సెక్రెటరీ నాగరాజు, బహుజన చైతన్య వేదిక అధ్యక్షుడు శివరామక్రిష్ణ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల నుంచి 10వ తరగతి పరీక్షలకు వెళ్లడానికి ఆటో చార్జీల నిమిత్తం విద్యార్థులకు రూ.2వేలు అ ందజేశారు. పాఠశాల హెచ్ఎం గుణవతి, యంగ్ ఇండియా వెంకటేశులు, రవి, హనుమంతునాయక్, నారాయణ, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహిళల కోసం 'కలలకు రెక్కలు'

డ్వాక్రా కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగమణి

పెనుకొండ టౌన్, మార్చి 8 : మహిళలను మరింత అభివృద్ధి చేసేవిధంగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ 'కలలకు రెక్కలు' అనే సరికొత్త పథకాన్ని ముందుకు తీసుకొచ్చారని తెలుగునాడు అంగన్‌వాడీ, డ్వాక్రా కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగమణి అన్నారు. టీడీపీ స్థానిక కార్యాలయంలో ఆమె శనివారం పథకానికి సంబంధించిన వివరాలు వెల్లడిం చారు. డబ్బుకొరతతో ఏ ఆడబిడ్డా చదువు వదిలిపెట్టి ఇంటికి పరిమితం కాకూడదనే ఆలోచనతో ఈ పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. ఇంటర్ పూర్తిచేసిన ఆడపిల్లలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చన్నారు.

కోనాపురంలో తీవ్ర నీటి ఎద్దడి

- ఏళ్లు గడుస్తున్నా తాగునీటి బోరుబావులకు మరమ్మతులు చేపట్టని వైనం
- వ్యవసాయ బోర్లను ఆశ్రయిస్తున్న గ్రామస్థులు


రెండేళ్లుగా మరమ్మతులకు నోచుకోని బోరుబావి


కోనాపురం వ్యవసాయ బోరుబావి నుంచి నీరు తెచ్చుకుంటున్న వృద్ధురాలు

పెనుకొండ రూరల్, మార్చి 8 : మంత్రి ఉష వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉన్న పెనుకొండ నగర పంచాయతీ గ్రామాల్లో కొన్ని నెలల నుంచి తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. దాహార్తితో గ్రామస్థులు విలవిల్లాడుతు న్నారు. సమస్యను పరిష్కరించడంలో అటు అధికారులు, ఇటు పాలకులు విఫలమవుతున్నారు. పెనుకొండ నగర పంచాయతీలోని కోనాపురంలో 300కుటుంబాలున్నాయి. జనాభా 1500కుపైగా ఉంది. గ్రామానికంతా మూడు తాగునీటి బోరుబావులుండగా.. అందులో ఒకటి మరమ్మతులకు గురైంది. మిగిలిన రెండు బోరుబావుల్లోనూ అరకొరగా నీరు వస్తోంది. ఆ నీరు గ్రామానికి సరిపోవడం లేదు. దీంతో ప్రస్తుతం వేసవిలో తాగునీటి కోసం గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. రెండేళ్లుగా మరమ్మతులకు గురైన బోరుబావిని బాగు చేయించాలని మునిసిపల్ అధికారులు, కౌన్సిలర్లకు విన్నవించినా ఎవరూ పట్టించు కోవడం లేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. దీంతో వేసవిలో తాగునీటి కోసం పనులు వదులుకుని వ్యవసాయ బోరుబావుల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

చేతి వృత్తులకు బీజేపీ పెద్దపీట

కేవీఐసీ చైర్మన్ మనోజ్‌కుమార్


సమావేశంలో మాట్లాడుతున్న కేవీఐసీ చైర్మన్

హిందూపురం, మార్చి 8 : భారత్‌కు ఆత్మ నిర్భర్ ఒక చిహ్నం లాంటిదని ఖాదీ, గ్రామ పరిశ్రమల ఉ త్పత్తుల కార్పొరేషన్ జాతీయ చైర్మన్ మ నోజ్‌కుమార్ అ న్నారు. ఆయన శుక్ర వారం హిందూపురంలోని ఎంజీఎం క్రీడా మైదానంలో చేతి వృత్తిదారులకు అధునాతన పరికరాలు అందించారు. ఇవి ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కింద అందించినట్లు తెలిపారు. చేతి వృత్తులకు బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. కరోనా సమయంలో ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ తీసుకొచ్చి రూ.20లక్షల కోట్లతో ప్రత్యేక, ఆర్థిక సమగ్ర ప్యాకేజీని ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కుమ్మరులు, తేనేటీగల పెంపకందారులకు, పేపర్ కుటీ పరిశ్రమలవారికి, చింతపండు రైతులకు, ఉచితంగా పరికరాలు అందజేశారు. వీరికి ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. ఈ పంపిణీ కార్యక్రమానికి కేవీఐసీ చైర్మన్ మనోజ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ.. మారుతున్న కాలానుగుణంగా చేతి వృత్తులు కనుమరుగవుతున్న నేపథ్యంలో వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఆధునిక పనిముట్లు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రైల్వే ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఖాదీ దుస్తుల స్టాల్స్‌ను మనోజ్‌కుమార్ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కేవీఐసీ కమిషన్‌కు సంబంధించి సౌత్‌జోన్ డిప్యూటీ సీఈఓ మదన్‌కుమార్‌రెడ్డి, బాంబే జోన్ నల్లముత్తు, స్థానిక బీజేపీ నాయకులు రమణమూర్తి, రమేష్‌రెడ్డి, ఆదర్శ్, నగేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ఆదరించండి

మాజీ మంత్రి రఘువీరారెడ్డి

మడకశిర రూరల్ మార్చి 8: కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని సీడబ్ల్యూసీ సభ్యులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గోవిందాపురం పంచాయతీలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ప్రచారకార్యక్రమం నిర్వహించారు. మొదట గ్రామంలోని కావేలమ్మదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. అనంతరం సమావేశంలో రఘువీరారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభం తీరుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు.నాయకులు మంజునాథ్, బీఎస్ మూర్తి, ప్రభాకర్‌రెడ్డి, విశ్వనాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పురంలో కేంద్ర బలగాల కవాతు

హిందూపురం, మార్చి 8: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో హిందూపురానికి కేంద్ర బలగాలు వచ్చాయి. మూడు రోజుల క్రితమే బీఎస్ఎఫ్ ఫోర్స్ పురానికి చేరుకుంది. జిల్లా ఎస్పీ మాదవరెడ్డి ఆదేశాలతో శుక్రవారంస్థానిక పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ కంజక్షన్ మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో ఎన్నికలు సజావుగా సాగేందుకు కేంద్ర బలగాలు రాష్ట్రాలకు వచ్చాయి. అందులో భాగంగా హిందూపురానికి కూడా వచ్చారని ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియో గించుకునేందుకు పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో నిబంధనలు పాటించాలన్నారు. ఓటర్లకు స్థానిక పోలీసులతో పాటు సెంట్రల్ ఫోర్స్ భరోసా ఉంటుందని అందుకే కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కవాతులో స్థానిక సీఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.